
ప్రజాశక్తి
బుధవారం 18 జనవరి 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





ప్రత్యామ్నాయ బీచ్ పెదపట్నం

- మౌలిక వసతుల కల్పనకు పర్యాటక శాఖ కసరత్తు
- మంగినపూడిలో పోర్టు నిర్మాణానికి సన్నద్ధం



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం మండలం మంగినపూడిలో ఓడరేవు నిర్మాణ పనులు ప్రారంభానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. నిర్మాణ సమయంలోనూ, ఆ తర్వాత ఈ రేవు నుంచి రవాణా ప్రారంభించే సమయంలోనూ పర్యాటకులకు సమస్యగా మారకుండా సంబంధిత శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే మంగినపూడి పర్యాటక బీచ్‌ను దీనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదపట్నంనకు మార్చాలని పర్యాటకశాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది.

నాలుగేళ్ల క్రితం జరిగిన బ్లూఫ్రాగ్ బీచ్ గుర్తింపు ప్రక్రియలో మంగినపూడి బీచ్ రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచింది. బ్లూఫ్రాగ్ బీచ్‌గా గుర్తింపు పొందితే అంతర్జాతీయ పర్యాటకులు కూడా సందర్శించేందుకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చడానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వ మంజూరు చేస్తుంది. అయితే దీని సమీపంలోనే పోర్టు నిర్మాణం నిమిత్తం పర్యావరణ అనుమతులకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసింది. పోర్టు నిర్మాణం, పోర్టు ద్వారా జరిగే కార్గో రవాణాతో బీచ్ పరిసరాల్లో కాలుష్యం విస్తరిస్తుందనే కారణంతో బ్లూఫ్రాగ్ బీచ్ ఎంపిక ప్రక్రియ

(మిగతా 6లో)



'నారాయణ' దుశ్చర్య

- పూర్తి ఫీజు కట్టలేదని విద్యార్థులను ఉదయం నుండి రాత్రి వరకు బయటే ఉంచిన యాజమాన్యం
- ఆకలితో అలమటించిన విద్యార్థులు
- తల్లడిల్లిన తల్లిదండ్రులు
- ఫోన్లు చేసినా కనికరించని సిబ్బంది

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నారాయణ కళాశాలల యాజమాన్యం దుశ్చర్య మరోసారి బయటపడింది. ఫీజు కట్టలేదని విద్యార్థులను ఉదయం నుంచి రాత్రి పదిన్నర గంటల వరకు గేటు బయటే ఉంచేసిన వైనం మంగళవారం చోటు చేసుకుంది. నగరంలో సమీపంలోని పెనమలూరు మండలం కానూరు శివారులో గల నారాయణ జూనియర్ కళాశాల బ్రాంచ్లో చదువుతున్న వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు సంక్రాంతి సెలవుల అనంతరం మంగళవారం కళాశాలకు చేరుకున్నారు. కళాశాలలో ఒక్కో విద్యార్థి నుండి మొత్తం రూ.2.40 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. అయితే మొత్తం ఫీజు చెల్లిస్తేనే కళాశాలలోకి అనుమతిస్తామంటూ కొంత మంది విద్యార్థులను కళాశాల డిజిఎం, ప్రిన్సిపాల్, డీన్ చెప్పి ఉదయం నుంచి రాత్రి 10.30గంటల వరకు గేటు బయట ఉంచేశారు. దీంతో ఏంచేయాలో పాలుపోక విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తమ తల్లిదండ్రులకు పరిస్థితిని వివరించారు. విజయనగరానికి చెందిన గేదెల శ్రావణ్ నాయుడు మొత్తం ఫీజు రూ.2.40 లక్షలకుగాను రూ.1.90 లక్షలు గతంలోనే చెల్లించారు. మంగళవారం మరో రూ.30 వేలు చెల్లించినా పూర్తిగా చెల్లిస్తేనే లోనికి అనుమతిస్తామంటూ బయటే ఉంచేశారు. ఇలా సుమారు వందమంది వరకు విద్యార్థులు కళాశాల బయటే ఉండిపోయారు. వీరంతా ఫోన్లో పరిస్థితి తమ కుటుంబ సభ్యులకు వివరించారు. శ్రావణ్ నాయుడు తండ్రి సత్యం విజయనగరం నుంచి కళాశాల ప్రిన్సిపాల్, డిజిఎం, డీన్లతో మాట్లాడినా ఫలితం లేకపోయింది. చివరికి అర్‌ఐఒకు ఫిర్యాదు చేయడంతో

(మిగతా 6లో)

ప్రజల మనిషి కుండనాల భాస్కరరావు

వార్త 4 పేజీలో

వర్ధంతి సభలో బాబూరావు, రమాదేవి



పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, ఎపి పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు; చిన్నారుల కోలాటం

త్వరలో బందరు పోర్టు పనులు ప్రారంభం

ఎంపి బాలశౌరి



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : త్వరలో బందరు పోర్టు పనులను ప్రారంభిస్తామని ఎంపి వల్లభనేని బాలశౌరి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన స్పందన సమావేశ మందిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న బందరు పోర్టు నిర్మాణానికి ఫైనాన్షియల్ క్లోసర్, పర్యావరణ అనుమతులపై పూర్తి స్పష్టత వచ్చిందన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) ద్వారా సుమారు రూ.4 వేల కోట్లు మంజూరయ్యాయన్నారు. పర్యావరణ అనుమతులు మంజూరయ్యాయని నాలుగైదు రోజుల్లో అధికారకంగా పత్రం విలువడిన వెంటనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో చిన్న, పెద్ద, మధ్యతరగతి పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు మంజూరుకు కషి చేస్తామని ఎంపి హామీ ఇచ్చారు.



గొల్లపూడిలోని టిడిపి కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు, పోలీసుల వాగ్వాదం

గొల్లపూడిలో ఉద్రిక్తత

- ప్రైవేటు స్థలంలో ఉందని టిడిపి కార్యాలయానికి తాళం వేసేందుకు పోలీసుల యత్నం
- గేటు వద్ద బైఠాయించి అడ్డుకున్న పార్టీ శ్రేణులు
- చెదరగొట్టి తాళం వేసిన వైనం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

గొల్లపూడి ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని టిడిపి కార్యాలయం వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఈనెల 18న పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తుండగా.. పోలీసులు కార్యాలయ గేట్లకు తాళాలు వేసేందుకు ప్రయత్నించారు. పోలీసులను అడ్డుకునేందుకు టిడిపి నేతలు, కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో ఆ పార్టీ నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. టిడిపి గొల్లపూడి గ్రామ కమిటీ ఆధ్వర్యాన కార్యాలయాన్ని పునరుద్ధరించి ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించేందుకు రంగులు వేయించారు. అలాగే పార్టీ కార్యాలయ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు పార్టీ నేతలు

(మిగతా 6లో)

ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్ కోసం అవస్థలు

వివింసి కార్యాలయం వద్ద గంటల తరబడి నిరీక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద నగరంలోని వివిధ డివిజన్లకు సంబంధించిన శానిటరీ ఇనిస్పెక్టర్లు, పర్మినెంట్ శానిటేషన్ కార్మికులు, ఇతర ఉద్యోగులు సైతం ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్ నమోదు కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. విఎంసి ప్రధాన కార్యాలయం వద్ద గంటల తరబడి గుంపులు గుంపులుగా ఉండిపోక తప్పడం లేదు. మారిన అటెండెన్స్ ప్రక్రియ కారణంగా నగర వ్యాప్తంగా ఆయా డివిజన్లలో విధులు నిర్వహించే శానిటరీ ఇనిస్పెక్టర్లు, కార్మికులు ప్రధాన కార్యాలయం వద్దకు అనేక వ్యయప్రయాసాల కోర్చి రావాల్సి వస్తోంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మిషన్ ద్వారా ఐరీష్ మస్టర్‌ను ఏ డివిజన్‌కు ఆ డివిజన్‌లో పర్మినెంట్ కార్మికులు, శానిటరీ ఇనిస్పెక్టర్లను ఇప్పటి వరకు మస్టర్ వేసే విధానం ఉండేది. కానీ సిఎఫ్‌ఎంఎస్ ద్వారా జీతాలు తీసుకునే ఉద్యోగులందరికీ గవర్నమెంట్ యాప్ ద్వారా ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టమ్ (ఎఫ్‌ఆర్‌ఎస్) మస్టర్ వేసే విధానం కొత్తగా ప్రభుత్వం తీసుకొచ్చింది. గవర్నమెంట్ యాప్ ఎక్కడికక్కడ డౌన్‌లోడ్ కానందున ..దీనికి సంబంధించిన లొకేషన్ ఎక్కడయితే చూపిస్తుందో యాప్ అక్కడే ఓపెన్ అవుతుంది. విఎంసిలోని ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వ యాప్ లొకేషన్‌ను యాడ్ చేశారు. ఉద్యోగ, కార్మికులకు మస్టర్ వేయాలంటే యాప్ లొకేషన్ ఎక్కడయితే ఉంటుందో ఆ ప్లేస్‌లోకే అందరూ తప్పని సరిగా రావాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితి



విఎంసి ప్రధాన కార్యాలయం వద్ద అటెండెన్స్ కోసం గుమికూడిన కార్మికులు, ఉద్యోగులు

మంగళవారం ఏర్పడింది. 64 డివిజన్‌లో పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులు, శానిటరీ ఇనిస్పెక్టర్లు, ఇతర విభాగాల్లోని ఉద్యోగులుసైతం వందల సంఖ్యలో విఎంసి ప్రధాన కార్యాలయంనకు విధుల్లో చేరే ఉదయం 10.30 గంటలకు, సాయంత్రం 5.30 గంటలకు రెండు సార్లు రావాల్సి వస్తుండటంతో...విఎంసి ప్రధాన గేటు దాని పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడింది. మస్టర్ కోసం వీరందరూ ఉదయం 10 గంటలకు 10:30 లోపు, సాయంత్రం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు అటెండెన్స్ నమోదు కోసం ప్రధాన కార్యాలయం వద్ద గుమిగూడటంతో విఫరీతమైన రద్దీ ఏర్పడింది. ఐరీష్ మస్టర్ కోసం యాప్ లొకేషన్ ఉన్న ప్రధాన కార్యాలయం వద్దకు రోజుల్లో రెండు సార్లు నగరంలోని సుదూరు ప్రాంతాల నుంచి కార్మికులు, ఉద్యోగులు రావాల్సి వస్తుండటంతో కొంత పనిని కూడా వదిలేసి రావాల్సి వస్తోందని కార్మికులు వాపోతున్నారు. అనేక వ్యయ ప్రయాసాలకోర్చి వచ్చినా...ఇక్కడ మస్టర్ కోసం గంటల తరబడి నిరీక్షించక తప్పడం లేదని కార్మికులు వాపోతున్నారు. ఎక్కువ మంది శానిటేషన్ కార్మికులకు స్మార్ట్ ఫోన్లు లేనందున ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ నమోదుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక కార్మికుని ఫోన్‌కి, ఫోన్ లేని మరొక కార్మికుడి ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు చేయాలంటే వీలుకాక తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఈ విధానాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యాప్ లొకేషన్ పాయింట్స్‌ను విస్తరించడంతో పాటు, దీనిని ఏర్పాటు చేసేలోపు, ప్రధాన కార్యాలయం వద్దకు వచ్చి మస్టర్ వేయించుకునేందుకు కొంత సమయాన్ని కార్మికులకు కేటాయించాలని వారు కోరుతున్నారు. నగర మేయర్, కమిషనర్ స్పందించి, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుంది.

సచివాలయ ఉద్యోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఫెర్రీ గ్రామంలో నివసిస్తున్న రామ్‌శెట్టి దుర్గాంబిక కేతనకొండ గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విజయవాడలో



గ్రూప్ -1 పరీక్షలకు వెళతూ గొల్లపూడి వద్ద రోడ్డు ప్రమాదంలో దుర్గంబిక మరియు ఆమె తమ్ముడు తీవ్ర గాయాల పాలయ్యారు. తల్లిదండ్రులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు రూ.65 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం మంగళవారం మండల కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, మండల అధికారి రామకష్ణ నాయక్, కొటికలపూడి సర్పంచ్ రెంటపల్లి నాగరాజు, కొటికలపూడి సొసైటీ అధ్యక్షులు సయ్యద్ జానీ, కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు మీరా, కేతనకొండ పంచాయతీ కార్యదర్శి సరోజా బాయి, వైసిపి నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, బండి వెంకట్రావు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం

ప్రజాశక్తి-తిరువూరు: పరిపూర్ణ చారిటబుల్ ట్రస్టు నిర్వా హులు తిరువూరు జంగాల కాలనీలోని నిరుపేద కుటుంబాలకు



మంగళవారం అల్పహారం అందజేశారు. ఆకలితో ఇబ్బందులు పడుతున్న పేదలు, చిన్న పిల్లలను గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో సహాయం చేస్తున్నామని ట్రస్టు వ్యవస్థాపకులు ఎస్ నాగేశ్వరరావు తెలిపారు. మన కుటుంబాల్లో జరిగే ఎన్నో ఫంక్షన్ల కు డబ్బులు వధా చేస్తుంటామని, అలాంటి సందర్భాల్లో పరిపూర్ణ ట్రస్టు ద్వారా అడవుల్లో నిసహాయకులుగా జీవించే వారికి ఆసరాగా ఉంటామని చెప్పారు. తమ ట్రస్టు సభ్యులం చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఒక టీమ్ గా ఏర్పడి సహాయం చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో పరిపూర్ణ వ్యవస్థాపకులు సిరికొండ నాగేశ్వరరావు, వరలక్ష్మి, షకీలా, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రేష్మా తదితరులు ప్పాల్గొన్నారు..

మహిళ ఆత్మహత్యాయత్నం రక్షించిన ఎస్‌డిఆర్‌ఎఫ్ పోలీసులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ ప్రకాశం బ్యారేజి 60వ ఖానా వద్ద కృష్ణా నదిలో దూకి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన సంఘటన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల



మేరకు... మంగళగిరికి చెందిన కలవకొల్లు దుర్గ, భర్త వీరయ్యతో కలిసి ఉంటోంది. వీరికి 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. భార్యాభర్తల మధ్య గత కొద్ది కాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు, కలహాలు చోటుచేసుకోవటంతో మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మంగళగిరి నుంచి వచ్చి, ప్రకాశం బ్యారేజి 60వ ఖానా వద్ద కృష్ణా నదిలోకి దూకేసింది. దీంతో సమాచారం అందుకున్న ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని కృష్ణా నదిలో దూకిన మహిళ దుర్గను రక్షించి బయటకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ రక్షక్ పోలీసులు అంబులెన్సును రప్పించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించిన అనంతరం దుర్గను ఆమె తండ్రి ముసలయ్యకు వన్‌టౌన్ పోలీసులు అప్పగించారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవనిగడ్డలో ఏర్పాటుకు అనుమతి మంజూరుచేయాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావులకు వినతి పత్రాన్ని దళిత సంఘాల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు చింతా ప్రసాద్, న్యాయవాది పులి శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలపై తొలగని అడ్డంకులు


- నాలుగు పట్టణాల్లో ప్రత్యేక అధికారుల పాలన
- అమరావతి పల్లో...పట్టణమో తెలియక అయోయమం
- ప్రజాప్రతినిధులను ఎన్నుకోలేని రాజధాని వాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 3 మున్సిపాల్టీలకు మంగళగిరి-తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు ఎప్పటికి జరుగుతాయన్నది ఆయా ప్రాంత వాసులకు అంతుబట్టడం లేదు. 2021లో మార్చిలో గుంటూరు కార్పొరేషన్ సహా మరో ఆరు మున్సిపాల్టీలకు ఎన్నికలు జరిగాయి. 2022 ఏప్రిల్‌లో జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు మాత్రం 2022 సెప్టెంబరులో వెలువడ్డాయి. పెండింగ్‌లో ఉన్న గురజాల, దాచేపల్లి నగర పంచాయతీలకు 2021 అక్టోబరు 15న ఎన్నికలు నిర్వహించారు. ఇదే సమయంలో స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించారు. కానీ పొన్నూరు, బాపట్ల, నర్సరావుపేట మున్సిపాల్టీలకు మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్‌కు ఎన్నికలు ఇంకా నిర్వహించలేదు. తుళ్లూరు మండలాన్ని మున్సిపాలిటీగా మార్చాలనే ప్రతిపాదనతో ఈ మండలంలో ఎన్నికలు జరగలేదు. రాజధాని ప్రాంతంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోలేకపోయారు.

ఉమ్మడి జిల్లాలో మొత్తం 57 జెడ్‌పిటిసిలకు గాను 54కు ఎన్నికలు జరిగాయి. తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరు జెడ్‌పిటిసి స్థానాలకు 2020లోనే నోటిఫికేషన్ ఇవ్వలేదు. తరువాత మంగళగిరి, తాడేపల్లి పట్టణాలు, పలు గ్రామాలు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని 21 గ్రామాలను కలిపి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌లో 50 డివిజన్లు చేయాలని అధికారులు ఇప్పటికే ప్రతిపాదించారు. హైకోర్టు స్టే ఉత్తర్వులతో ఈ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగలేదు. పొన్నూరు, బాపట్ల, నర్సరావుపేట మున్సిపాల్టీల్లో పరిసర గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ కూడా పలువురు కోర్టును ఆశ్రయించారు. మూడు మున్సిపాల్టీలకు కూడా ఎన్నికలు నిర్వహించలేదు. మొత్తం మీద ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు మునిసిపాలిటీలు,మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్‌లో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది.

మరోవైపు రాజధాని ప్రాంతంలో మొత్తం 29 గ్రామాలు



ఉండగా ఏడు గ్రామాలు మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్ విలీనం చేయగా తుళ్లూరు మండలంలోని 19, మంగళగిరి మండలంలోని మూడు గ్రామాలు కలిపి అమరావతి మెట్రోపాలిటన్ నగరంగా రూపొందించాలని 2021లో ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రతిపాదనను 22 గ్రామాల వారు వ్యతిరేకించారు. గతేడాది సెప్టెంబరులో అమరావతి మున్సిపాల్టీ ఏర్పాటు చేస్తూ ఇచ్చిన నోటీఫికేషన్‌పైనా గ్రామ సభల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. సెప్టెంబరు 12 నుంచి వారం రోజుల పాటు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా 22 గ్రామాలకు మున్సిపాల్టీని అంగీకరించబోమని గ్రామసభల్లో తీర్మానం చేశారు.

రాజధాని ప్రాంతం పల్లే... పట్టణమో అర్ధంకానీ పరిస్థితి ఉందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజధానిలోని 29 గ్రామాలను కలిపి ఒక కార్పొరేషన్‌గా మారిస్తే అభ్యంతరం లేదని కానీ రాజధాని ప్రాధాన్యతను తగ్గించేందుకు ఐదు గ్రామలను తాడేపల్లి, మంగళగిరి మున్సిపాల్టీల్లో విలీనం చేయడాన్ని రైతులు తప్పుపడుతున్నారు. వాస్తవంగా తాడేపల్లి, మంగళగిరి మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకుండా ఏదో కారణంతో వాయిదా వేయాలన్న తలంపుతో అధికార పార్టీ నాయకులు కూడా స్టే ఉత్తర్వుల తొలగింపునకు ప్రయత్నమేమీ చేయడంలేదనే విమర్శలు ఉన్నాయి. రాజధాని మార్పును వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఉద్యమం ప్రభావం ఈ రెండు పట్టణాలపై తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు.

దేవుని ప్రేమ జీవితాలను మారుస్తుంది

గుడివాడ : ఏసుక్రీస్తు ఆశీర్వాద పండుగల చివరి రోజు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఏసుక్రీస్తు ఆశీర్వాద పండుగలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళి పాప క్షమాపణ కోసం సిలువ మరణం పొందారన్నారు. మత మార్పుడి కంటే మనుషుల మార్పు ఎంతో అసరమని బ్రదర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ క్రైస్తవ నాయకులతో పాటు ఆహ్వాన కమిటీ ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని వినతి

గుడివాడ : గుడివాడలో దళితుల కోసం క్రైస్తవ శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం వద్ద దళిత క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం జరిగింది. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వేసుపోగు విజయ్ బాబు, జడ జాన్ రాజు, బలసాని ఎలీషా, తాళ్ళూరి ప్రశాంత్, కంచర్ల సుధాకర్ వెంపటి సైమన్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

మోపిదేవి దేవస్థానంలో త్వరలో జరగబోయే వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఆలయ ఈవో లీలా కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలి

ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు

ప్రజాశక్తి -మొవ్వ

రంగుమారిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం



తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న హరిబాబు, నారాయణరావు తదితరులు

నారాయణ రావు,స్థానిక సంఘ నేతలతో కలిసి మొవ్వ మండలంలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. పంట పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో ధాన్యపు రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంఘ నేతలతో తమగోడు వెళ్ళబోసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. దీంతో చలించిన నేతలు అండగా ఉంటామని రైతులకు ధైర్యం చెప్పి ముందుకు సాగారు. పంట చేతికివచ్చే అదునులో కురిసిన వర్షాల భారి నుంచి పంటను కాపాడుకునేందుకు ఉన్న వనరులతో రైతులు ప్రయత్నాలు చేసినా పంట నాణ్యత కోల్పోయిందని హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. రైతులకు భరోసా లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో మిల్లర్లు చెప్పిన ధరకు ధాన్యం తెగనమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాయ శాతం తెలుసుకునేందుకు మినీ మిల్లింగ్ మిషన్లు ఆర్‌బికెలలో ఏర్పాటు చేసి మిల్లరు ప్రమేయంలేకుండా అక్కడే ధర నిర్ధారణ చేయాలన్నారు. గత ప్రభుత్వాలు 15 శాతం వరకు పాయ ఉన్నా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాయ శాతాన్ని 25 శాతానికి పెంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం మండల నాయకులు వడ్డి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది గొరిపర్తి శ్రీనివాసరావు, రైతులు నెరుసు ఏడుకొండలు, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు పరిహారం అందించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

2020 ఏప్రిల్‌లో కురిసిన వడగండ్ల వాన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం చెల్లించే చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బందర్ పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిని కలిసి వినతి పత్రం అందజేశారు. అప్పుడు కురిసిన వర్షాలకు కృత్తివెన్ను,బంటుమిల్లి మండలంలోని సుమారు 4,524 మంది రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. నష్ట అంచనాలను కూడా ప్రభుత్వానికి వెళ్లినా ఇప్పటివరకు నష్ట పరిహారం రాలేదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎంపి బాలశౌరి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిసెట్టి నాగేశ్వరరావు, నాయకులు పి.కృష్ణ, పుప్పాల.శ్రీనివాసరావు, పి.వెంకట శివయ్య ఉన్నారు.

నిర్లక్ష్యం చేస్తే ఊరుకోం

గన్నవరం : ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తే ఊరుకోబోమని రైతులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేస్తామని ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గన్నవరం మండలంలో చాలా గ్రామాల్లో ధాన్యం ఇంకా పొలాల్లోనే ఉందన్నారు. కుప్పలు నూర్చిన, యంత్రాలతో కోసిన కొంతమంది రైతులు ధాన్యం ఆరబెట్టే పనిలో ఉన్నారని పేర్కొన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. పురుషోత్తపట్నం, ముస్తాబాద, కేసరపల్లి, సావరగూడెం ఏరియాలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడంలో ఇంకా ఆలస్యం జరుగుతోందన్నారు.



బుక్‌లెట్‌ను అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వేకనూరు పంచాయతీ శివారు గుడివాక వారి పాలెం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గతంలో గ్రామస్తులు కోరిన విధంగా కృష్ణానదిలో గుడివాక వారి పాలెం వద్ద ర్యాంపు నిర్మాణానికి రూ.4.50 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. టెండర్లు ప్రక్రియ పూర్తి చేసుకొని త్వరలోనే నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థిక సమస్యలు, కరోనా కష్టకాలంలో కూడా ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపకుండా ముఖ్యమంత్రి జనరంజకమైన పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో పి.శైలజ కుమారి, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు ఓర్రె నరేష్ బాబు, గ్రామ పార్టీ కన్వీనర్ తుంగల వేణుగోపాలస్వామి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, స్థానిక పార్టీ నాయకులు చందన అంకినీడు, గుడివాక శ్రీమన్నారాయణ, బండే వసంతరావు, బండే వెంకటేశ్వరరావు, భరత్, గరికపాటి సుధాకర్, బండే సుబ్బారావు, నాగరాజు, గుడివాక మాధవి, పలువురు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సిపిఐ నేత రావి బాబూరావు మృతి

ప్రజాశక్తి - చల్లపల్లి

సిపిఐ అవనిగడ్డ నియోజకవర్గ మాజీ కార్యదర్శి రావి బాబూరావు(76) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. గత మూడు రోజుల నుండి తీవ్ర అనారోగ్య సమస్యతో బాధ పడుతున్న ఆయన వక్కలగడ్డలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రావి రాఘవయ్య, రాజ్యంలకు మూడో సంతానంగా ఆయన జన్మించారు. సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, ఎపి కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బాబురావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు, మాలేంపాటి కాంచన రావు, ప్రజానాట్యమండలి హైదరాబాద్ కార్యదర్శి హనుమానుల జగన్మోహనరావు, టీడీపీ నాయకులు గుత్తికొండ కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మీర్ రిజ్వాన్, కొండేటి భాస్కరరావు, రిటైర్డ్ ఈ ఓ పి ఆర్ డి దాసి సీతారామరాజు తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో పది రోజులుగా జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. మొత్తం 72 టీములు ఇందులో పాల్గొన్నాయి. ముదిరాజ్ పాలెం సిసి జట్టు మొదటి స్థానంలో నిలిచింది. యంగ్‌బాయ్స్ రెండో స్థానంలో ఉంది. బహుమతి ప్రధానోత్సవ సభలో సిఐ సత్యనారాయణ పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు మాజీ సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు అందించిన రూ.20వేలు, షీల్డును అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేలు నగదు షీల్డ్ ఇచ్చారు. యువకులు క్రీడా స్పూర్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సీతయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న సిఐ సత్యనారాయణ

అనిల్‌కు బుద్ధప్రసాద్ నివాళి

అవనిగడ్డ : ఆదివారం రాత్రి హత్యకు గురైన టిడిపి కార్యకర్త మేడికొండ అనిల్(వంద) మృతికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు నివాళులర్పించారు. మంగళవారం అనిల్ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనిల్ మృతి వల్ల కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని దానితోపాటు సీతాయలంకలో పార్టీకి నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అనిల్ హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బుద్ధ ప్రసాద్, టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, శీలం అశ్విన్, కర్ర సుధాకర్, బండి రాఘవ తదితరులు పాల్గొన్నారు. అనిల్ అంతిమయాత్ర అవనిగడ్డలో



నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్

ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అభిమానులు, పార్టీ సభ్యులు, బంధుమిత్రులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. వైసిపి నాయకులు నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్ తదితరులు అనిల్ మతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

నిందితులను శిక్షించాలి : జనసేన

గుడివాడ : అంథుడైన గుడివాడ మున్సిపల్ ఉద్యోగి యడమ సాంబశివరావు మృతికి కారణమైన నిందితులను అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని గుడివాడ జనసేన నాయకులు పాలంకి సారథి, సందు పవన్ కుమార్ డిమాండ్‌చేశారు. స్థానిక ఆంజనేయ పేటలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో అంథుడైన యడమ సాంబశివరావు మున్సిపల్ కార్యాలయంలో నాల్గో తరగతి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ ఉండేవారని పేర్కొన్నారు. పని చేయాలంటే ప్రతినెలా రూ.10వేల ఇవ్వాలంటూ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఉన్నత అధికారులు అతనిపై ఒత్తిడి చేశారన్నారు. వడ్డే గిరి, ఆర్జా కృష్ణ, మోటేపల్లి రాంబాబు, శాయిన నాని, కొట్టే శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్‌జిఒ అసోసియేషన్ ఎన్నికలు

అవనిగడ్డ : విజయవాడలో బుధవారం జరిగే రాష్ట్ర ఎన్జీవోల ఎన్నికలలో ఉద్యోగులంతా పాల్గొనాలని ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి రాజేంద్ర కుమార్ కోరారు. స్థానిక ఎన్జీవోస్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్జీవో కార్యాలయం వద్ద ఆ సంఘం 2023 టేబుల్ కేలండర్‌ను ఆవిష్కరించారు ఎన్జీవోస్ డివి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సురేష్, డి.పద్మ, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.వెంకట స్వామి, కిరణ్, మస్తాన్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

లంక భూముల రైతులకు మేలు : పేర్ని నాని

కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణానది తీరాన లంక భూముల్లో సేద్యం చేస్తున్న వేలాది మంది రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. మంగళవారం ఆయన మచిలీపట్నం నియోజకవర్గంలో లంక భూములకు సంబంధించి పలు విషయాలు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌తో చర్చించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని లంక భూముల కేటగిరీలను మార్చేందుకు ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించిందన్నారు. జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, రివర్ కన్జర్వేటర్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)లతో ఉన్న కమిటీ కేటగిరీ మార్పుపై వచ్చే దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ సిఫారసు చేస్తారన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండల కేంద్రమైన పెదపారుపూడి బిసి కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబాల వారిని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా మంగళవారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి బియ్యం బస్తాతోపాటుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, గుండపునేని శ్రీనివాసరావు (స్వామి), చప్పిడి కిశోర్, మాజీ సర్పంచ్ గారపాటి నాగబాబూరావు, చెరుకూరి విజయ్ కుమార్, కలపాల కిషోర్, డి.జెమినిబాబు, గోగం రామారావు, నత్తా వాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వర్ల

ఎంఆర్‌పిఎస్ నిరసన

గుడివాడ : మాదిగలను ఏ,బి,సి,డిలుగా వర్గీకరించాలని, ఈనెల 30 నుండి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, భారతదేశంలోని కులాల గణంకాల ప్రకారం 50 శాతం నుంచి 80 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ ఎంఆర్‌పిఎస్ డిమాండ్ చేసింది. మంగళవారం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య ఆదేశాల మేరకు గుడివాడ నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు గుడివాడ ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీస్ స్టేషన్ ఈ కార్యక్రమంలో కంచర్ల సుధాకర్, వెంపటి సైమన్, కొడమల్ల గంగాధర్ ,తాళ్లూరి ప్రశాంత్ ,వేసుపోగు సాగర్, బనంపూడి సురేష్, కాటూరి శ్రీనివాసరావు, అత్తిటిసాల్మన్, వంగూరి చిన్నసత్యానందం వేసుపోగు నహీమియా, కంచర్ల విజయ్, బలసాని యోహాను బలసాని ఎలీషా, వంగెవరపు రవితేజ,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు

సంక్రాంతి ఆటల పోటీల బహుమతి ప్రదానోత్సవ సభల్లో బాబూరావు


మొగల్‌రాజపురంలో...


పి.నైనవరంలో...


61వ డివిజన్‌లో...


వాంబేకాలనీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న పట్టణ పౌర సంక్షేమ సంఘాల రాష్ట్ర కన్వీనర్ బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: సంక్రాంతి పండుగ సందర్భంగా సింగ్‌నగర్ 60వ డివిజన్ వాంబేకాలనీలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఎ, బి, సి, ఇ, జి బ్లాక్‌లో యువతీ, యువకులకు షటిల్, సైకిల్ స్లో, ముగ్గులు, మ్యూజికల్ చైర్, కుండ కొట్టుట, లెమన్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు సి.బ్లాక్ అపార్ట్మెంట్ల వద్ద పట్టణ పౌర సంక్షేమ సంఘాల రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబురావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలైన ఎంతోమంది క్రీడాకారులకు ప్రభుత్వాల ప్రోత్సాహం లేకపోవడంతో వెలుగులోకి రాలేకపోతున్నారన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. వాంబే కాలనీకి ఉన్న చెడు ముద్రను తొలగించి మంచి మార్గాన నడవడానికి ఎల్లప్పుడూ ప్రజాసంఘాలు తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థ వ్యవస్థాపకులు కొవ్వాడ నారాయణరావు జ్ఞాపకార్థం ఈ ఆటలు పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. చిన్నారులు యువకులు ఈ సందర్భంగా ప్రదర్శించిన డ్యాన్సులు, నత్య రూపకాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ప్రేమ ఆదరణ సేవ సంస్థ బాధ్యులు కొవ్వాడ అన్నపూర్ణ, కొవ్వాడ నాగేంద్ర, ప్రజా సంఘాల నాయకులు జి. ఝాన్సీ రాణి, ఎస్.కె.పీరు, ఎ.రత్నకుమారి, ధనికొండ కనకదుర్గ, అవనిగడ్డ పద్మ, పి.రవికుమార్, జి.సాయికుమార్, ఎన్.మహేష్, ఎస్.అప్పన్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. సింగ్‌నగర్ 61వ డివిజన్ శాంతినగర్ భాస్కర్ కొట్టు సెంటర్లో సోమవారం సాయంత్రం సిహెచ్.బాబూరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలు పట్ల తగిన ప్రోత్సాహం కనబరచడంలేదన్నారు. క్రీడల్లో రాణించడానికి క్రీడాకారులకు తగిన ఆదరణ ఉండటం లేదన్నారు. స్థానిక ప్రజా సంఘాలు సంక్రాంతి పండగ సందర్భంగా కుటుంబాలన్నింటినీ ఏకం చేయడం కోసం క్రీడా సంస్కతి కార్యక్రమాలు జరిపి ప్రజలందరినీ చైతన్యం చేస్తూ క్రీడల పట్ల ఆసక్తి కలుగజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగాయి. రాజేశ్వరి బందంచే ప్రదర్శించిన భరతనాట్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. స్టైలిష్ మధు టీం పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, కెవిపిఎస్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, పౌరసంక్షేమ సంఘం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, శ్రీనివాస్, ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి ఝాన్సీ, నాయకులు ఆర్ శివ, పార్వతి, సిహెచ్ అరుణ, ఎం శివమ్మ, నాగమ్మ, దేవి కుమారి, విజయ, ఆశ, డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్‌కె నిజాముద్దీన్, ఆర్ రాజేష్, వి మహేష్, బి సునీల్, సిహెచ్ సాయిసందీప్, లీలాసాగర్, వి శ్రీను, పూర్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** డివైఎఫ్ఐ, ఐద్వా మొగల్రాజపురం కమిటీల ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముగ్గులు పోటీలు, రన్నింగ్ రేస్, స్లో సైక్లింగ్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. బోయపాటి మాధవరావురోడ్డు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సోమవారం జరిగిన కార్యక్రమంలో పట్టణ పౌరసమాఖ్య రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రముఖ న్యాయవాది సంపర శ్రీనివాస్, మాచవరం ఎస్ఐ నాగమణి, డాక్టర్ ప్రశాంతి, అడుసుమిల్లి ప్రతిమ, ఐద్వా కార్యదర్శి మోహిని, యువజన సంఘం మాజీ కార్యదర్శి గుంటూరు వెంకటేశ్వరరావు, పౌర సంక్షేమ సంఘం నాయకులు మురహరిరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీలు, ముగ్గుల పోటీల నిర్వహణకు ఆర్థికంగా సహకరించిన దుర్గామల్లేశ్వర గుడి కమిటీ వారికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** గ్రామీణ ప్రాంతాల్లో యువతీ, యువకుల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు అన్నారు. పి.నైనవరం గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం రాత్రి బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బట్టా సోమయ్య, గండికోట సీతయ్య, శ్రీనివాసరావు, పోకల వీరాంజనరావు, మాతంగి నాగమల్లేశ్వరరావు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి కుండనాల భాస్కరరావు

- వర్ధంతి సభలో బాబూరావు, రమాదేవి
- ఆటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం


భాస్కరరావు, అనిల్‌వంశీలకు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-భవానీపురం: కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి అవిరళ కృషి చేసిన కార్మిక నాయకుడు కుండనాల భాస్కరరావు అని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పౌర సంక్షేమ సంఘం సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. విద్యాధరపురం మర్రిచెట్టు సెంటర్‌లో ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి ఆధ్వర్యంలో మంగళవారం 44వ డివిజన్‌లో కుండనాల భాస్కరరావు 18వ వర్ధంతి, కుండనాల అనిల్ వంశీ స్మృత్యర్థం సభ జరిగింది. తొలుతగా భాస్కరరావు, అనిల్ వంశీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కుండనాల భాస్కరరావు ఆర్టీసీలో పనిచేస్తూనే, కార్మిక వర్గానికి అండగా నిలబడేవారన్నారు. అలాగే డివైఎఫ్ఐ నగర అధ్యక్షునిగా, కార్యదర్శిగా పనిచేశారని గుర్తుచేశారు. సిపిఎం పక్షాన పేదల ప్రజలకు, యువతకు అనేక విధాలుగా సేవలందించారని తెలిపారు. ఆయన లేని లోటు సిపిఎంకు, ప్రజా సంఘాలకు తీరనిదన్నారు. కుండనాల భాస్కరరావు నిరంతరం ప్రజల మధ్యన ఉండి వారికి సేవలు అందించేవారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ ఆర్థిక విధానాలతో దేశం అనేక ఒడిదుడుకులకు లోనవుతోందన్నారు. ప్రధాని మోదీ పాలనలో మత ఘర్షణలు పెచ్చుమీరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకూ నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రేషన్ షాపుల ద్వారా బియ్యం తప్పితే ఏమీ ఇవ్వని పరిస్థితి నెలకొందని అన్నారు. అందరూ కలిసికట్టుగా సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలన్నారు. ప్రజలకు వామపక్ష పార్టీలు ఎల్లవేళలా అండగా ఉంటాయని తెలిపారు. రమాదేవి మాట్లాడుతూ భాస్కరరావు కార్మికులకు అండగా ఉండటమే కాకుండా, సంక్రాంతి పండుగలు వచ్చినప్పుడు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ అందరూ కలిసే విధంగా మంచి కార్యక్రమాలు చేపట్టేవారన్నారు. ఆయన కుమారుడు అనిల్ వంశీ కూడా మృతిచెందడం బాధాకరమన్నారు. పశ్చిమ ఐద్వా నాయకురాలు కుండనాల శేషుమణి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. నేడు మహిళలపై లైంగికదాడులు, వేధింపులు ఎక్కువయ్యాయని, రక్షణ కోసం కరాటే వంటి వాటిల్లో శిక్షణ పొందాలని రమాదేవి కోరారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన జానపద నృత్యాలు, కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి ఇ.వి.నారాయణ, నాయకులు తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్, ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, విక్రం లక్ష్మి, సిసిఐ నాయకులు ప్రసాద రాజు, ఎఎల్ నారాయణ, ప్రజా నాట్యమండలి పి.అప్పన్న, గంధం అంజిబాబు, వాపడల్లి రాజు, చంటి, కొండ పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు



అనంత రాములు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణం 14వ వార్డు నెహ్రూనగర్ నందు మంగళవారం కెవిఆర్ కళాశాల విశ్రాంత ఉద్యోగులు అనంత రాములు అనారోగ్యంతో మతి చెందారు. రాములు మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక టిడిపి నేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సత్యవతి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్, సీనియర్ నాయకులు కొండూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-తిరువూరు: డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ నెల18వ తేదీన తిరువూరు విన్నర్స్ కోచింగ్ సెంటర్ మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు సత్యనారాయణ తెలిపారు. పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. మోడల్ పరీక్ష రాసే అభ్యర్థులు ఫీజు వంద రూపాయలు చెల్లించాలని తెలిపారు.

పోలీసు వ్యవస్థలేని సమాజాన్ని ఊహించలేం : బాలశౌరి



సమావేశంలో మాట్లాడుతున్న హారిక, వేదికపై ఎంపి, కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, విధులను ప్రధాన కర్తవ్యంగా భావిస్తూ విధేయత, దైర్యం, నిజాయితీ చూపుతూ న్యాయం తరఫున నిలబడే పోలీసులకు సమాజం ఎల్లప్పుడూ సెల్యూట్ చేస్తుందని బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో రూ.70 లక్షలతో నూతనంగా నిర్మించిన స్పందన సమావేశ మందిరాన్ని ఆయన, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ పి.జాషువాలతో కలిసి ప్రారంభించారు. బందరు ఎంపి ల్యాడ్ నిధుల నుంచి రూ.15 లక్షలు, పోలీస్, సహకార సంఘం, సంక్షేమ నిధులు రూ.55 లక్షలు కలిపి మొత్తం రూ.70 లక్షలతో నూతన స్పందన సమావేశ మందిరాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు బాలశౌరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలోచన మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో స్పందన కార్యక్రమం పకడ్బందిగా నిర్వహిస్తున్నామన్నారు. స్థల వివాదాలు, మహిళలకు రక్షణ, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీల హక్కులు పొందడానికి ఇది ఎంతో దోహదం చేస్తుందన్నారు. స్పందన ఉద్యేశాన్ని పూర్తి స్థాయిలో నెలవేర్చాలని, ప్రతి సామాన్యుడికి సమస్య పరిష్కారం అందించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ అభ్యర్ధన మేరకు జిల్లా కేంద్రమయిన మచిలీపట్నం కలెక్టరేట్లో అధికారుల సమావేశాలకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా రూ. కోటి నిధులతో పూర్తి హంగులతో కూడిన నూతన స్పందన సమావేశ మందిర నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎంపి ల్యాడ్ నిధుల నుంచి రూ 25 లక్షలు, సీఎస్ఐఆర్ కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచి మరో రూ 75 లక్షలు రాబోయే రెండు మూడు నెలల్లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా ఐదారు కోట్ల రూపాయలతో స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా 5 ఎకరాల స్థలంలో క్రీడలు, వాకింగ్ ట్రాక్, వ్యయామశాల కోసం స్టేడియం నిర్మించనున్నామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టరును ఆయన కోరారు. స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనాన్ని ఆధునీకరించడంతో పాటు ఆంధ్రబ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం కమ్యూనిటీ హాలు నిర్మించి ప్రజల అవసరాల నిమిత్తం అందుబాటులోనికి తీసుకొస్తామన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం కోరుతూ వచ్చే ప్రజలకు సౌకర్యాలతో భవనాన్ని నిర్మించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఎంపీ ల్యాడ్ నిధులు ప్రజల అభ్యున్నతికి వినియోగిస్తూ ఎంపి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని కతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ జాషువ మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం నిర్మాణ దశలో ఆగిన భవనానికి ఎంపి నిధులను మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయించారని కొనియాడారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక, పోలీస్ అధికారులు, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

20న సిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్‌శర్మ కృష్ణాజిల్లాలో పర్యటన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సమీర్ శర్మ ఈ నెల 20న జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

బాషా వెల్లడించారు. మంగళవారం కలెక్టర్ తమ నివాసంలో అధికారులతో సమావేశం నిర్వహించి సమీర్ శర్మ పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. 20న ఉదయం 11 గంటలకు అధికారులతో సమావేశమై సుస్థిరాభివృద్ధి అంశాలపై జిల్లాలో సాధించిన లక్ష్యాలు సమీక్షిస్తారన్నారు. అనంతరం వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడతారన్నారు. ఉదయం 12.30 గంటలకు కాలుష్య నియంత్రణ మండలి జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయం, అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తారని వివరించారు. ఈ సమావేశంలో సుస్థిరాభివద్ధి లక్ష్యాలలో 8 ప్రధాన సూచికలలో జిల్లా సాధించిన లక్ష్యాలు సమీర్ శర్మ సమీక్షిస్తారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ 8 ప్రధాన సూచికలలో లక్ష్యాలు సమీక్షించారు. వైద్యం, శిశు సంక్షేమం, విద్యాశాఖలకు సంబంధించిన సూచికలు ఎనీమియా నివారణకు, బరువు, ఎత్తు తక్కువ పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, అవసరమైన చికిత్స తీసుకుంటున్న చర్యలు, క్షేత్రస్థాయిలో డేటా సేకరణ, ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌లో డేటా నమోదు వంటి అంశాలపై కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జెడ్పీ సిఇఒ జి.శ్రీనివాసరావు, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ గీతాబాయి, ఐసిడిఎస్ పిడి ఎస్.సువర్ణ, సిపిఒ వై.శ్రీలత, డిఇఒ తాహరా సుల్తానా, డిపిఒ నాగేశ్వరనాయక్, సమగ్రశిక్షా ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంప్రదాయాలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

తెలుగు సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎన్నారై కిరణ్ కుమార్ అన్నారు. గన్నవరం మండలం అల్లాపురం గ్రామంలో డిఎస్ ప్రసాద్ మెమోరియల్, సిపిఎం ఆధ్వర్యంలో పాటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి రోజుల్లో గ్రామీణ



సభలో మాట్లాడుతున్న ఎన్ఆర్ఒ కిరణ్‌కుమార్

ప్రాంతాల్లో యువకులు పేకాట, కోడిపందాలు, ఇతల జూదాల వైపునకు వెళ్లకుండా ఇలాంటి క్రీడలు సన్మార్గంలో పయనింపజేయటానికి దోహదపడతాయన్నారు. సంప్రదాయ క్రీడలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలని కోరారు. అనంతరం ముగ్గులు, ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. సిపిఎం నాయకులు మల్లంపల్లి జయమ్మ, అవుటపల్లి సాంబయ్య, కాసిం పేరా, మోహనరావు, సుబ్బారావు, ఉప సర్పంచ్ అవుటపల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

71వ రోజుకు విమానాశ్రయ బాధితుల దీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం

విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ దావాజీగూడెంలో నిర్వాశితులు చేపట్టిన ఉద్యమం మంగళవారానికి 71వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు ఏసురత్నం మాట్లాడారు. పరిహారం విషయమై ప్రజా ప్రతినిధులు, అధికారులు మాటలు చెబుతున్నారే తప్ప చేతల్లో చేయడం లేదని విమర్శించారు. నిర్వాశితులకు అద్దె బకాయిలు చెల్లించడంతోపాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో గృహాల నిర్మాణం చేపట్టి అప్పగించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఇస్తే తాము కట్టుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడంలో అలక్ష్యం వహిస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం దిగొచ్చి న్యాయం చేసే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న తిరుపతి శ్రీనివాసరావు, ఎంపిపి కొండవీటి వెంకట రమణకుమారి, బసవపూర్ణ

సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-కోడూరు

గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న సంప్రదాయ కళలు, క్రీడలను కాపాడటానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని టీఎస్ఆర్ గ్రూపు అధినేత తిరుపతి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాత్రి కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో ఐద్వా, సిఐటియు , ప్రజా సంఘాల, గ్రామస్తుల సహాయ సహకారాలతో మహిళలకు ముగ్గులు, చిన్నారులకు వివిధ రకాల ఆటలు పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అతిథులు అందజేశారు. ముఖ్యఅతిథిగా టిఎస్ఆర్ గ్రూప్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు, మండల పరిషత్ అధ్యక్షురాలు కొండవీటి వెంకట కుమారి హాజరయ్యారు. తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుధ్యంతోపాటుగా మానసిక వికాసం కల్గుతుందన్నారు. విశ్వనాథపల్లి గ్రామ అభివృద్ధికి టిఎస్ఆర్ గ్రూపు తరఫున సహకారాన్ని అందజేస్తామని ప్రకటించారు. విజేతలకు శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రూ.10వేలు విలువ చేసే బహుమతులను టిఎస్ఆర్ గ్రూప్ చెందిన తిరుపతి శ్రీనివాసరావు స్పాన్సర్ చేశారు. కోడూరు మండలం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి మాట్లాడుతూ విశ్వనాథపల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాలనుండి సంక్రాంతి క్రీడలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. జిల్లా రైతు నాయకులు కొండవీటి వెంకటనారాయణ మాట్లాడుతూ గ్రామంలో కొప్పనాతి తాతయ్య ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసవపూర్ణ మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. టిఎస్ఆర్ గ్రూపు చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, బసవపూర్ణను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, సిఐటియు డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు, రైతు సంఘ నాయకులు పోలబత్తిన మోహనరావు, కొప్పనాతి తాతయ్య,మెండు బాలాజీ, తోట నాంచారయ్య, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలో రజకుల వీధిలో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతికి ఫ్యాన్సీ షాప్ విశ్వనాథం, రెండు, మూడు బహుమతులకు ఎమ్మెస్ లక్ష్మీ, స్లో సైక్లింగ్ బాలికలు, బాలురులకు దోసనపూడి మధుసూదన్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు విరాళాన్ని అందజేశారు. టగ్ ఆఫ్ వార్, తాడులాగుడట పోటీల్లో బహుమతులకు సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఉద్యోగి గిరి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో లంకదాసుల అజయ్ ఘోష్, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, గౌరిశెట్టి నాగేశ్వరరావు, మాజేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కైకాల సత్యనారాయణకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపీ కీర్తిశేషులు కైకాల సత్యనారాయణ సంస్మరణ కార్యక్రమాన్ని ఆయన జన్మస్థలమైన కవుతరం గ్రామంలో మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సన్నిహితులు మాట్లాడుతూ కైకాల సత్యనారాయణ కవుతరం గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన లేని లోటు తీరనిదని పేర్కొన్నారు. తానా మాజీ అధ్యక్షులు వడ్లమూడి రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ఘనతను కొనియాడారు. ఆయన సహకారంతో 100 నిరుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. చాపరాల జగన్మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని వెంకటసుబ్బారావు, కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పడమటి సుజాత,కవుతరం గ్రామ మాజీ ఎంపీటీసీ తూము పద్మజ, తూము చలమయ్య, కెఆర్‌పి, వడ్లమూడి దేశపతి, నాగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుస్తులు పంపిణీచేస్తున్న నిర్వాహకులు

పేద పిల్లలకు పౌష్టికాహారం అందేనా?

డైట్ చార్జీలను పెంపుపై ఉదాసీనత
నాలుగేళ్లుగా పాత చార్జీల ప్రకారమే భోజనం
అగమ్యగోచరంగా మెనూ అమలు



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

పేద విద్యార్థులకు డైట్ చార్జీలు పెండంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. దీంతో ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఆశ్రయం పొందుతూ చదువుకుంటున్న విద్యార్థులకు పుష్టికర ఆహారం అందించడం ప్రహసనంగా మారింది. డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన ఆహారాన్ని అందించి పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందిందని పలువురు ఆక్షేపిస్తున్నారు. నాడు నేడుపై ప్రత్యేక దృష్టి పెట్టి పలుమార్లు సమీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వం డైట్ చార్జీల పెంపుదలను ఇంత వరకు పట్టించుకోలేదు. దీంతో పాత డైట్ చార్జీల ఆధారంగానే ఆహారం అందించాల్సి వస్తోంది.

5లక్షలకుపైగా విద్యార్థులు

రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ స్కూళ్ళతో పాటు వసతి గృహాలు కలిపి దాదాపు 3,289 ఉన్నాయి. వీటిల్లో కాలేజీ హాస్టల్స్‌తో కలిపి 1073 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 642 ఎస్టీ, 1152 బిసి వసతి గృహాలు ఉన్నాయి. వీటితో పాటుగా 194 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, 118 గిరిజన సంక్షేమ గురుకులాలు, 110 బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. ఎస్సీ విద్యా సంస్థలలో 2.56లక్షలు, ఎస్టీ విద్యాలయాలలో 1.33లక్షలు, బిసి ఇనిస్టిట్యూట్స్‌లో 1.13లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు. గత మూడేళ్లుగా డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల వీరందరూ పుష్టికర ఆహారానికి నోచుకోలేక పోతున్నారు.

2019ఎన్నికల సమయంలో పెంపుదల

ఉమ్మడి రాష్ట్రంలో 2011 ప్రాంతంలో డైట్ చార్జీలను పెంపుదల చేశారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం కూడా తొలుత దీనిపై దృష్టి సారించలేదు. విభజనకు ముందు మూడేళ్ళ, విభజన అనంతరం 4 సంవత్సరాల పాటు పాత డైట్ చార్జీలనే అమలు చేస్తూ వచ్చింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తడంతో 2019 ఎన్నికల సమయం సమీపిస్తున్న సమయంలో పెంచింది. 2018లో డైట్ చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు 2018 జూన్‌లో ఉత్తర్వు(జివో ఎంఎస్ నంబరు 82)లు జారీ చేసింది. మూడు, నాలుగు తరగతుల ప్రీ మెట్రిక్ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు రూ. 750 నుంచి రూ. 1000కి, ఐదు, ఆరు, ఏడు తరగతుల పిల్లలకు రూ. 750 నుంచి రూ. 1250కి, ఇంటర్ ఆపై తరగతుల విద్యార్థులకు రూ. 1050 నుంచి రూ. 1400 పెంచారు. ఇవి పెంచి దాదాపు 4 ఏళ్లు అవుతోంది. నాటి నిత్యావసర ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచారు. ఈ నాలుగు సంవత్సరాలలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. వీటికి అనుగుణంగా పెంచాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు వేయలేదు. పౌష్టిక విలువలతో కూడిన పదార్థాలను అందించాలనే ఉద్దేశంతో సంక్షేమ విద్యా సంస్థల్లో ప్రత్యేక మెనూను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం ప్రతి రోజు ఉదయం పాలు, స్నాక్స్ కింద వేరు శనగ చిక్కీలు, పండ్లు, వారంలో ఆరు రోజులు గుడ్లు, మూడు రోజులు చికెన్‌తో పాటు ఇతర ఆహార పదార్థాలు అందించాల్సి ఉంటుంది. రేట్లు పెరగడంతో పాత డైట్ చార్జీలతో నాణ్యమైన ఆహారాన్ని అందించడం కష్టంగా మారుతోంది.

ఆసక్తి చూపని సిఎం

మరో వైపు డైట్ చార్జీలు పెంచాలని అధికారులు ఇది వరకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గత ఆగస్టు మాసంలో దీనిపైన సిఎం సమీక్షించారు. దాదాపు 15 శాతం డైట్ చార్జీలు పెంచితే ప్రస్తుతం ఉన్న మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించడం సాధ్యమవుతుందని అధికారులు సిఎంకి వివరించారు. దీని ప్రకారం ఏడాదికి రూ. 150 కోట్ల వరకు వ్యయం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న వాటితో పోల్చితే ఈ వ్యయం నామ మాత్రమే. కానీ డైట్ చార్జీల పెంపుదలపై సిఎం ఆసక్తి చూపలేదని సమాచారం. ఈ అంశంపై కాకుండా నాడు నేడుపై చర్చించి సమీక్షను ముగించినట్లు తెలిసింది.

నేటితో ఎపిఎన్‌జిఒ ఎన్నికల నామినేషన్ల గడువు పూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ అధికారుల సంఘం (ఎపిఎన్‌జీఓ) ఎన్నికల నామినేషన్ల దాఖలుకు బుధవారంతో గడువు ముగియనుంది. అధ్యక్షులు, అసోసియేట్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి తదితర 20 ఆఫీస్‌బేరర్లకు సంబంధించిన ఎన్‌జీఓ ఎన్నికల ప్రక్రియకు నామినేషన్ల దాఖలుకు బుధవారం గడువు పూర్తవుతుంది. ఈనెల 19 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఒకటికి మించి నామినేషన్లు దాఖలైతే ఈనెల 31వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ప్రస్తుత ఎపిఎన్‌జీఓ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి ప్యానల్ మరోసారి పోటీ చేసేందుకు బుధవారం నామినేషన్లు వేయనుంది.

19న వేమన పద్యాలపై పోటీలు

అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వం అధికారికంగా వేమన జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 19వ తేదీన విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాలలో వేమన పద్యాలపై పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. నగరంలోని అన్ని కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ గుర్తింపు కార్డులతో గురువారం ఉదయం 9 గంటలకు తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. విజేతలకు అధికార భాషా సంఘం తరపున బహుమతులు అందజేస్తామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి



గొల్లపూడి టిడిపి కార్యాలయం వద్ద దేవినేని ఉమా తదితరులు

గొల్లపూడిలో ఉద్రిక్తత

ప్రణాళిక సిద్ధం చేశారు. ఈక్రమంలో అకస్మాత్తుగా పోలీసులు పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించి ఇది ప్రైవేట్ వ్యక్తులకు చెందినది కావడంతో పార్టీ నేతలు, కార్యకర్తలను ఖాళీ చేయించాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు ప్రైవేట్ స్థలం నుంచి టిడిపి కార్యాలయాన్ని ఖాళీ చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, ఇతర నేతలు అక్కడికి చేరుకుని కార్యాలయం గేటు ముందు బైఠాయించారు. పలువురు టిడిపి నేతలు కూడా అక్కడికి చేరుకుని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు విజయవాడ పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, ఇతర పోలీసు అధికారులు తమ సిబ్బందితో పార్టీ నేతలు, కార్యకర్తలను అక్కడి నుండి పంపించేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు, టిడిపి శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ముందుజాగ్రత్త చర్యలు విజయవాడ నుంచి గొల్లపూడికి ప్రత్యేక బెటాలియన్లను అక్కడి ఏర్పాటు చేశారు. తమ విధి నిర్వహణను అడ్డుకోవద్దనికాగా మాజీ మంత్రి దేవినేని ఉమాకు ఎసిపి హనుమంతరావు సూచించారు. అయితే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పార్టీ కార్యాలయ గేట్లకు పోలీసులు ఎలా తాళం వేస్తారని ఉమా ప్రశ్నించారు. దీంతో పార్టీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అక్కడి నుండి చెదరగొట్టి తాళం వేశారు. అయితే కొంతమంది నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో ఉన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ తహశీల్దార్ గొల్లపూడి వెళ్లి టిడిపి నేతలతో చర్చించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్టీ కార్యాలయం వద్ద పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.

కుటుంబ సభ్యుల మధ్య విభేదాలను
ప్రోత్సహిస్తున్న వైసిపి : దేవినేని ఉమా విమర్శ

పార్టీ కార్యాలయం ఉన్న స్థలం మాజీ మంత్రి దేవినేని ఉమా అనుచరుడు, టిడిపి కార్యకర్త, ఆలూరి చిన్నాకు చెందినదని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. గత కొన్నేళ్లుగా ఇదే స్థలంలో కార్యాలయం కొనసాగుతోందని తెలిపాయి. గొల్లపూడి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆలూరి చిన్నా తల్లి, సోదరుడు, సోదరి గిఫ్ట్ డీడ్‌గా రిజిస్టర్ చేసినట్లు పేర్కొన్నాయి. అయితే ఆకస్మికంగా చిన్నా తల్లి, సోదరి అధికార వైసిపి నేతల అండతో తమ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేశారని, చిన్నా సోదరుడు రద్దు చేయలేదని చెబుతున్నాయి. మాజీ మంత్రి ఉమా మాట్లాడుతూ టిడిపికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి వైసిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయాలని చిన్నా తల్లి, సోదరిపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. చిన్నా కుటుంబ సభ్యుల మధ్య ఉన్న విభేదాలను ఉపయోగించుకుని పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేయించేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రత్యామ్నాయ బీచ్ పెదపట్నం

నుంచి మంగినపూడి బీచ్‌ను తప్పించారు. రోజుకు వెయ్యి మందికిపైగా సందర్శించే ఈ బీచ్‌లో అప్పటి నుంచి పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడంలేదు. ఈ కారణంతోనే రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక ప్రాజెక్టులో భాగంగా బీచ్ సమీపంలో 20 ఎకరాలు కేటాయించాలని సూచించినా అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలకు ఉపక్రమించలేదు.

పెదపట్నంలోనే....

ప్రస్తుతం ఉన్న బీచ్ సమీపంలోనే పోర్టు నిర్మాణం జరగనుంది. ఈనెలాఖరునగానీ, ఫిబ్రవరి మొదటి వారంలోగానీ పోర్టు నిర్మాణం ప్రారంభించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. పెదపట్నం వద్ద బీచ్‌లో పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఉన్న అవకాశాలను పర్యాటకశాఖ పరిశీలిస్తోంది. మంగినపూడికి, పెదపట్నానికి మధ్య ఆరు కిలోమీటర్లు దూరం ఉండటంతో పర్యాటకుల ప్రయాణానికి కూడా సమస్య ఉండదని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే పెదపట్నంలో పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

'నారాయణ' దుశ్చర్య

రాత్రి 11 గంటల సమయంలో వ్యక్తిగతంగా సంజాయిషీ లెటర్లు తీసుకుని లోనికి అనుమతించారు. విద్యార్థులు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాలు లేక తీవ్ర అవస్థలు పడ్డారు. తమ పిల్లలను మానసికంగా హింసిస్తున్న నారాయణ కళాశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి మొబైల్ కోర్టు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : నగర వీధుల్లో జనావాసాల్లోకి పందులు వస్తున్నందున వాటి పెంపకం దారులపై చార్జిషీట్లు దాఖలు చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ దినకర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో సర్కిల్-3 కార్యాలయంలో మంగళవారం జరిగిన మొబైల్ కోర్టులో కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ ముందు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 16 కేసుల్లోని వారిని హాజరుపరిచారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న, విచ్చలవిడిగా పశువులను రోడ్ల పైకి వదిలేస్తున్న, రోడ్లపై చెత్త వేస్తున్న వారికి న్యాయమూర్తి రూ.5,060 జరిమానా విధించారు. మరోసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ డాక్టర్ ఏ.రవిచంద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నూక ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : పేర్ని

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఈ ఏడాది ఖరీఫ్‌లో అన్నదాతలు నానా ఇబ్బందులు పడ్డారని, ఆరుగాలం కష్టం చేసి తీసుకొచ్చిన రంగు మారి, నూకలైన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి



జెసి అపరాజితసింగ్, సివిల్ సప్లయిస్ మేనేజర్‌తో మాట్లాడుతున్న పేర్ని నాని

రైతుకు ఆపన్న హస్తం అందించాలని మాజీ మంత్రి కృష్ణాజిల్లా వైసిపి అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌ను కోరారు. మంగళవారం ఆయన జాయింట్ కలెక్టర్ చాంబర్లో జేసీని కలిసి రైతుల కష్టాలను వివరించారు. గత డిసెంబర్ నెలలో తరచూ బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడటంతోపాటు పాటు తమిళనాడులో వచ్చిన తుఫాను కారణంగా కృష్ణాజిల్లాలో దాదాపు వారం రోజులు పాటు అకాల వర్షాలు పడడంతో ఆందోళన చెందిన రైతాంగం హడావిడిగా కోతలు కోసి పనలను వేశారన్నారు. ఆ పనలు సరిగా ఆరకపోవడం, ఆ తర్వాత అడపా దడపాగా వర్షాలు కురిచాయన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రైతులు కుప్పలను ఇప్పుడిప్పుడే తీస్తున్నారని, వాటిలోని పనలు కొంత పాయి, నూకలగా ధాన్యం రాలడంతో రైతులు ఎంతో నిరాశ చెందుతున్నారన్నారన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, సివిల్ సప్లై డిస్ట్రిక్ మేనేజర్ శ్రీధర్కు ఎమ్మెల్యే పేర్ని నాని సూచించారు. ఇదే విషయమై, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బుధవారం కృష్ణాజిల్లాలోని శాసనసభ్యులు అందరం కలిసి రైతులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 34,600 మంది రైతుల నుండి 3 లక్షల 17 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. 29,500మంది రైతుల 2 లక్షల 82 వేల టన్నుల ధాన్యానికి సంబంధించిన నగదును భోగి పండుగ ముందు రూ.42 కోట్లు, కనుమ పండుగ రోజు రూ.164 కోట్లు అందజేసినట్లు ఎమ్మెల్యే పేర్ని నాని వివరించారు. ప్రతి ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంలో తేమశాతం కొలిచే పరికరాలు, నూక శాతం లెక్కించే యంత్రాల్లో ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాలే జిల్లాలో దాదాపు 90 శాతం ధాన్యం కొనుగోలు చేశారని, రైతు ఖర్చులు సైతం వారే చెల్లించినట్లు తెలిపారు.

తహశీల్దార్‌పై చర్యలకు లోకాయుక్త ఆదేశం

ప్రజాశక్తి-ఉయ్యూరు

మాజీ ప్రభుత్వ ఉద్యోగికి రేషన్ కార్డు మంజూరుచేసిన తహశీల్దార్‌ను గుర్తించి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఆదేశించారు. నందిగామ నగర పంచాయతీ పరిధిలోని వైద్య, ఆరోగ్యశాఖ మాజీ ప్రభుత్వ ఉద్యోగి (డ్రైవర్)ఎం.చంద్రమౌళికి తెలుపు రేషన్ కార్డు మంజూరుచేసిన అధికారుల పై క్రమశిక్షణా చర్యలను తీసుకోవలిసిందిగా ఎన్టీఆర్ జిల్లా కలక్టర్‌ను రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఆదేశిస్తూ ఉత్తర్వులను జారీచేశారు. ఉయ్యూరుకి చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు ఈకేసు విచారణ జరిగింది. అర్హులైన నిరుపేదలకు కార్డు మంజూరు కాకుండా అనర్హులు రేషన్ కార్డులు పొందుతున్నారని, నెలకు రూ. 34,070 పెన్షన్ పొందుతున్న మరీదు చంద్రమౌళి తెలుపు రేషన్ కార్డు కలిగి ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్టీఆర్ విజయవాడ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశాల మేరకు నందిగామ పోలీసు స్టేషన్లో ఐపీసీ 420 సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు. మరీదు చంద్రమౌళి లాంటి అనర్హులు ప్రభుత్వ పథకాలను సునాయాసనంగా ఉపయోగించుకుంటున్నారని శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మినీ జాబ్‌మేళాలో 11 మంది ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ సంకల్ప్ పథకం కింద స్థానిక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ట్రైనింగ్ సెంటర్లో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో వివిధ ఉద్యోగాలకు 11మంది ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఐసన్ ఎక్స్పీరియన్స్, వరుణ్ మోటార్స్, నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు కంపెనీలు ఈజాబ్ మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు.

తూము రమేష్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అమెరికాలోని ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్త)



తూము రమేష్‌ను సత్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్

సభ్యుడు తూము రమేష్‌ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆదివారం సత్కరించారు. మోపిదేవి మండలం కె.కొత్తపాలేనికి చెందిన రమేష్ అమెరికాలో ప్రోగ్రెస్ తెలుగు అసోసియేషన్‌కు సభ్యులుగా కొనసాగుతూ పదేళ్లుగా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నారన్నారు..తాట్ వేవ్ ఇన్ఫోసిస్టమ్స్ ఇండియా లిమిటెడ్ అధినేతగా యూఎస్ఏ, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్టణం, చల్లపల్లిలో ఎంత మంది యువతకు ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా స్వగ్రామం వచ్చిన రమేష్ అవనిగడ్డలో మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలి తనయుడు రాజా, ఎస్వీఎల్ కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటే ఊరుకునేది లేదు : కొట్టే

ప్రజాశక్తి -మొవ్వ

రంగుమారిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు,స్థానిక సంఘ నేతలతో కలిసి మొవ్వ మండలంలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. పంట పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో ధాన్యపు రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంఘ నేతలతో తమగోడు వెళ్లబోసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. దీంతో చలించిన నేతలు అండగా ఉంటామని రైతులకు ధైర్యం చెప్పి ముందుకు సాగారు. పంట చేతికివచ్చే అదునులో కురిసిన వర్షాల భారి నుంచి పంటను కాపాడుకునేందుకు ఉన్న వనరులతో రైతులు ప్రయత్నాలు చేసినా పంట నాణ్యత కోల్పోయిందని హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. రైతులకు భరోసా లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో మిల్లర్లు చెప్పిన ధరకు ధాన్యం తెగనమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాయ శాతం తెలుసుకునేందుకు మినీ మిల్లింగ్ మిషన్లు ఆర్‌బికెలలో ఏర్పాటు చేసి మిల్లర్ల ప్రమేయంలేకుండా అక్కడే ధర నిర్ధారణ చేయాలన్నారు. గత ప్రభుత్వాలు 15 శాతం వరకు పాయ ఉన్నా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాయ శాతాన్ని 25 శాతానికి పెంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి కౌలు రైతు సంఘం మండల నాయకులు వడ్డి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది గొరిపర్తి శ్రీనివాసరావు, రైతులు నెరుసు ఏడుకొండలు, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

ఉద్యోగులు నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించే సందర్భంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారం హక్కుల సాధన ఉద్యోగ సంఘాలతోనే సాధ్యమవుతుందని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం చల్లపల్లిలో బిఆర్ అంబేద్కర్ సేవా సదనంలో జరిగిన సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు విధులు నిర్వర్తించే సమయంలో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వాటిని అధికమించి విధులు నిర్వర్తించాలంటే ఉద్యోగ సంఘాల మద్దతు, పాత్ర కీలకమని వివరించారు. ఉద్యోగులు విధులు నిర్వహణతో పాటు హక్కులు, ఆత్మగౌరవం కాపాడుకోవడం కూడా ముఖ్యమేనన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించే క్రమంలో సచివాలయ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఉద్యోగులకు లక్ష్యాలను నిర్దేశించడం, వాటి అమలు కోసం అధికారులు తీవ్ర ఒత్తిడి తీసుకురావడం వల్ల ఉద్యోగుల్లో అభద్రతా భావం ఏర్పడుతోందన్నారు. అసోసియేషన్ రాష్ట్ర నేత డి. కోటయ్య, జిల్లా అధ్యక్షుడు మేడేపల్లి సుబ్బారావు, జి.నరేష్, కె.కిరణ్ కుమార్, జి.వీరంజనేయులు, ఎం.అనూష, సిహెచ్.సరళ, డి.లక్ష్మీదుర్గ, కె.సుబ్రహ్మణ్యేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఉద్యోగులతో దేవరపల్లి సురేష్‌బాబు

పాడి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని

ప్రజాశక్తి-గన్నవరం

పాడి రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. విజయ డెయిరీ సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ విభాగం, గన్నవరంలోని ఎన్టీఆర్ పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో గన్నవరం మండలం బల్లిపర్రులో మంగళవారం ఉచిత పశు వైద్య



ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న చలసాని ఆంజనేయులు

శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశుపోషణలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించటంతోపాటు, పశువు అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే గుర్తించి సరైన చికిత్స చేయించాలన్నారు. పశుపోషణలో లాభాలు రావాలంటే రమారమి ఏడాదికి ఒక దూడ పుట్టేలా చూసుకోవాలన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ పాలడుగు నాని మాట్లాడుతూ పాడి పచ్చగా ఉంటే రైతులు బాగుంటారన్నారు. తద్వారా గ్రామాలు, రాష్ట్రం, దేశం బాగుంటాయన్నారు. ఎన్టీఆర్ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి.శ్రీదేవి మాట్లాడుతూ పశువులకు సరైన యాజమాన్య పద్ధతులతో పాటు గర్భకోశ, ఇతర వ్యాధులను సకాలంలో గుర్తించి సరైన చికిత్సలు చేయించాలన్నారు. ఈ ఉచిత పశువైద్య శిబిరంలో తెంపల్లి గ్రామ సర్పంచ్ కొలుసు శిరీష, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. 15 పశువులకు సాధారణ, 6కు శస్త్రచికిత్స సంబంధిత, 85కు గర్భకోశవ్యాధులకు చికిత్సలు చేశారు. 18 దూడలకు ఏలికపాముల మందు, 534 గొర్రెలు, 66 మేకలకు నట్టలు నివారణ మందులు వేశారు. వైద్య శిబిరంలో వెటర్నరీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, అధ్యాపకులు సేవలందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ డి.నరేంద్రనాథ్, డాక్టర్ టి.సుస్మిత, డాక్టర్ పి.శిరీష, స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ కె.రాధాకృష్ణమూర్తి, పశువైద్యా అధికారి డాక్టర్ సుధీర్‌బాబు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

రంగు మారిన ధాన్యం కొనాల్సిందే : తహశీల్దార్

ప్రజాశక్తి -మొవ్వ

రంగు మారిన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేయాల్సిందేనని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీధర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు, గూడూరు, ఘంటసాల, మొవ్వ, మచిలీపట్నం మండలాలలోని రైస్ మిల్లర్లతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాయ వచ్చిన వడ్లు కూడా కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి వి.వి.ఫణికుమార్, తహశీల్దారు సిహెచ్. వీరాంజనేయప్రసాద్,ఎఒ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం : జెసి ఆదేశం



ప్రజాశక్తి-విజయవాడ
జిల్లాలో ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సియంఆర్) సరఫరాను వేగవంతం చేయాలని మిల్లు యజమానులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ జిల్లాలోని మిల్లు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిల్లు యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సియంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి త్వరితగతిన అందించే విధంగా చర్యలు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయని ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని రైతుల వద్ద నుండి రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించడం జరిగిందన్నారు.సమావేశంలో బ్యాంకు సెక్యూరిటీ సమస్యలు ఉన్నాయని మిల్లర్లు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ మిల్లర్ల సమస్యలను ఫోన్‌ద్వారా బ్యాంకర్లతో చర్చించారు. సమావేశంలో డిఎస్‌వో పి కోమలి పద్మ, డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీరామమూర్తి జిల్లాలో పలు రైస్ మిల్లు ప్రతినిధులు పాల్గొన్నారు.



షటిల్ విజేత కొత్తూరు తాడేపల్లి

ప్రజాశక్తి-విజయవాడరూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తూరు తాడేపల్లిలో ఐవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి నాన్ మెడలిస్టుల అవుట్‌డోర్ షటిల్ బ్యాడ్మింటన్‌లో కొత్తూరు తాడేపల్లి యువత విజేతగా నిలిచారు. సీనియర్స్‌లో విజయ్, సతీష్, జూనియర్స్ విభాగంలో ఫణి, సూర్య విజేతలుగా నిలిచారు. మూడు రోజులపాటు నిర్వహించిన పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కారెంపూడి కృష్ణకుమారి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఇ ఫ్రెండ్స్ సర్కిల్ ఛైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి, త్రివేణి కాలేజీ ప్రిన్సిపాల్ పామర్తి శ్రీనివాసరావు, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు ఎం.మురళీ, అతిథులు పలగాని ప్రసాద్, సిహెచ్ హరీష్, పి రంగనాయకులు, పులి నాగమల్లేశ్వరరావు, ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 37వ డివిజన్‌లోని 275వ సచివాలయం పరిధిలో 168వ రోజు మంగళవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.11 లక్షల విరాళం

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో ప్రతిరోజూ జరిగే నిత్యాన్నదానం పథకానికి పలువురు దాతలు మంగళవారం దేవాలయ అధికారులను కలిసి మొత్తం రూ.11,00,232 విరాళాన్ని అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

బంగారు భారతి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వున్ననాడే మనరాష్ట్రం, భారతదేశం అభివృద్ధిచెందుతాయని గాంధీదేశం సోషల్‌వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాంధీ నాగరాజన్ చెప్పారు. మంగళవారం ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు 'బంగారు' భారతి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్‌చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే యజ్ఞ అనే బాలికకు వెండి పట్టీలను భారతి అందచేశారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ దండయాత్ర – 2 పేరుతో తాను ప్రతినిత్యం చేస్తున్న పాదయాత్ర నేటితో 19 రోజులకు చేరుకుందని చెప్పారు. ప్రతిచోటా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలనే అంశాలను వివరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాగరాజన్‌తో పాటుగా గాంధీ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఆర్. శివరంజని తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న భారతి, గాంధీ నాగరాజన్

ఉర్సు ఉత్సవాలకు చందాపురం దర్గా ముస్తాబు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో ముస్లిం మైనార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా, పవిత్రంగా జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు



చందాపురం దర్గా ముస్తాబు అయింది. నందిగామ మండలం చందాపురం మధ్య ఉన్న హజరత్ సయ్యద్ బాలే మస్తాన్ షావలీ 38వ ఉర్సు ఉత్సవాలు చందాపురం దర్గాలో జరుపుకోవటానికి ముస్లిం పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు. దర్గా కమిటీ గౌరవ అధ్యక్షులు లాయర్ కరీముల్లా సారధ్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సయ్యద్ బాలే మస్తాన్ షావలీ గంధం ఉర్దూ స్కూలు వద్ద సయ్యద్ సర్దార్ ఇంటి వద్ద నుండి బ్యాండు, సన్నాయి మేళాలతో భారీ లైటింగ్ తో గంధం ఊరేగింపు బయలుదేరుననీ చందాపురం దర్గా అధ్యక్షులు షేక్ మస్తాన్ ఫిథాన్ మేస్త్రి మంగళవారం తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్గా వద్ద దీపారాధన జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి యేటా చందాపురం దర్గా ఉత్సవాలు నిర్వహిస్తుండడంతో చందాపురం దర్గాకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.

కొనసాగుతున్న గ్రామోత్సవం

ప్రజాశక్తి-విజయవాడరూరల్
రామవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవార్ల సంక్రాంతి జాతర మహోత్సవాల్లో భాగంగా గ్రామోత్సవం కొనసాగుతోంది. ప్రసాదంపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ సర్నాల గంగరత్నం, బాలాజీ దంపతులు మంగళవారం అమ్మ వారి రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాగతం పలికారు. గ్రామోత్సవంలో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బోయిన భాను ప్రదీప్, ఆలయ ఇఒ లోకేశ్వరి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

జూదాంధ్రప్రదేశ్‌గా మార్చారు : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆంధ్రప్రదేశ్‌ని జూదాంధ్రప్రదేశ్‌గా సీఎం జగన్మోహన్‌రెడ్డి మార్చేశారని, సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా విష సంస్కృతులకు వ్యసనాలకు ఆంధ్రప్రదేశ్ నిలయంగా మార్చేశారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ సంక్రాంతి ముసుగులో సీఎం జగన్, సజ్జల, వైసిపి నాయకులు ప్రజల నుంచి వందల కోట్లు కొల్లగొట్టారని, కోడి పందాలు ముసుగులో బరులు చుట్టూ జరిగింది గుండాట, పేకాట, మూడుముక్కలాట, కోతాటలే అని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో పందేలు జోరుగా సాగాయని, కత్తులు తగిలి మరణించిన రాజేష్, పద్మారావులవి ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారిందని, జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్లన్నీ విచ్చలవిడిగా అమ్ముడుపోయాయని, వందల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి కాకుండా జగన్, సజ్జలకు చేరాయని, డబ్బుపిచ్చితో జగన్మోహన్ రెడ్డి ప్రజలను వ్యసనపరులను చేస్తున్నారని ఆరోపించారు.

కీసర వద్ద వాహనాల రద్దీ

ప్రజాశక్తి-కంచికచర్ల: సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వచ్చిన వారు పండగ ముగించుకొని మంగళవారం తిరుగు ప్రయాణం అయ్యారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ, కర్నాటక తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డ కోస్తావాసులు సంక్రాంతి పండగ జరుపుకునేందుకు ఈ నెల 13న సొంత గ్రామాలకు వచ్చారు. సంక్రాంతి పండగ ముగియటంతో బుధవారం నుంచి విధులకు హాజరైయ్యేందుకు తిరిగి ప్రయాణం అయ్యారు. విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కోస్తాజిల్లాల నుంచి మంగళవారం ఉదయాన్నే సొంత కార్లల్లో తిరిగి ప్రయాణం కావటంతో హైదరాబాద్ వైపు వెళ్లే 65వ నెంబరు జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. విజయవాడ, ఇబ్రహీంపట్నం, మూలపాడు గ్రామాల్లో వాహనాలు బారులు తీరాయి. కీసర టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ పెరగడంతో టోల్‌గేట్ వద్ద సిబ్బంది అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు.





కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి-నందిగామ
కోడి పందేలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. సిఐ సతీష్, ఎస్ఐ సురేష్ స్పెషల్ బ్రాంచ్ టీం సంయుక్తంగా కోడి పందేల శిబిరంపై దాడులు చేశారు. రాఘవపురం గ్రామ శివారులో కోడి పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో 14 మందిని అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి నాలుగు పందెం కోళ్ళు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక కారు, రూ. 13,220 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించమని సిఐ సతీష్ హెచ్చరించారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నందిగామ
ఇటీవల ఇబ్రహీంపట్నం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న నందిగామ 99 టివి విలేకరి సింగంశెట్టి సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

జబర్దస్త్ ఫణికి సన్మానం

ప్రజాశక్తి-నందిగామ
తక్కెళ్లపాడు గ్రామానికి సంక్రాంతి పండుగకు వచ్చిన జబర్దస్త్ ఫణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ చల్లా శివాజీరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ధనమూరి నరసింహచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చెరువు బజార్ రోడ్డు బుద్ధ విహార్ పార్క్ వద్ద మంగళవారం గౌతమ బుద్ధ ధ్యాన కేంద్ర నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, హిమాలయ యోగి సంపత సదానంద గిరి మహారాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఈ రోజు ప్రజలు జీవితంలో అనేక రకాల ఒత్తిడి, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టినప్పుడు ఒత్తిడిని ఎదుర్కోవడానికి, జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి ధ్యానం సహాయపడుతుందన్నారు. బుద్ధ విహార్ ఉన్న చెరువును సుమారు 5 కోట్ల రూపాయలతో చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి అలాగే గ్రీనరీ, లైట్లుతో మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ రోడ్డులో గల చారుగుండ్ల కొండ కాంప్లెక్స్‌లో పట్టణ ముస్లిం మైనారిటీ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆసిఫ్ అలీతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని వారి సంక్షేమాన్ని వీడి మొండిచేయి చూపించాయన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు వారి సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. అలాగే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొయిద్దీన్, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రన్ హుసేన్, షాది ఖానా ఛైర్మన్ ఎక్బాల్ భాషా, సొసైటి అధ్యక్షులు బాల సైదా తదితరులు పాల్గొన్నారు.



ధ్యాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఉదయభాను